తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
మంగళవారం
31 మార్చి 2026
పేజీలు : 12

# సమర్థవంతంగా జనగణన

- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్
- ఎన్యుమమరేటర్లు... సూపర్వైజర్స్‌కు శిక్షణ



మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 30 (జనం సాక్షి): 2027 జనగణన నిర్వహణకు సంబం ధించి అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ సూచించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో ఎనీమరేటర్లకు సూపర్వైజర్లకు జన గణన ప్రక్రియపై శిక్షణా కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2027 జనగణన రెండు దశల్లో నిర్వహించబడుతుందని, మొదటి దశలో హౌస్ లిస్టింగ్ మరియు హౌసింగ్ సెన్సస్ ఉంటుందని తెలిపారు. ఈ దశలో సర్వే ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లి గృహాల వివరాలు సేకరిస్తారని స్పష్టం చేశారు. వాటిలో గృహ పరిస్థితులు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, కుటుంబాల ఆస్తుల సమాచారం నమోదు చేస్తారని అన్నారు.

ఈ వివరాలు రెండో దశ జనగణనకు ప్రామాణిక ఆధారంగా ఉపయోగపడతా యన్నారు. ఈ దశలో ఫీల్డ్ వర్క్‌తో పాటు 15 రోజుల స్వీయ నమోదు అవకాశం కూడా ఉంటుందని తెలిపారు. రెండో దశలో జనాభా గణన ఉంటుందని, ఎన్యూమ రేటర్లు ప్రతి ఇంటి నుండి ప్రజల వ్యక్తిగత వివరాలు నమోదు చేస్తారన్నారు. ఇందులో జనాభా గణాంకాలు, సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక వివరాలు, వలసలు, జననాల వివరాలు తదితర సమాచారం సేకరిస్తారని సూచించారు. ఫీల్డ్ వర్క్ అనంతరం 5 రోజుల రివిజన్ రౌండ్ నిర్వహించి వివరాలను ధృవీకరించాలని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో సర్వేను పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నందున అధికారులు ఎలాంటి పొరపాట్లుకు తావులేకుండా లేకుండా సమగ్రంగా వివరాలు నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ఇంటిని తప్పకుండా సర్వే చేసి ఎఫిషియెన్సీ మరియు అక్యురసీతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డీఈఓ విజయ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, డిపిఓ యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పల్లె బస్తీ నిద్ర స్వేరోలకు ఒక లక్ష్యం

డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



మల్దకల్ మార్చి 30 (జనంసాక్షి) జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం మార్లబీడు గ్రామంలో పల్లెబస్తీ నిద్ర కార్యక్ర మంలో ర్యాలీసభలో స్వేరోస్ ఫౌండర్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ స్వేరోస్ ఏం చేస్తారు స్వేరోస్ గా ఉంటే ఏం చేయాలని, దిశానిర్దేశం జరుగుతుందన్నారు. బుద్ధుడు, జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబ ేద్కర్, పెరియర్ రామస్వామి, ఛత్రపతి శివాజీ మహారాజ్, కాన్సిరాము ఆలోచనలు ఆలోచన విధానాలను కొనసాగించేదే స్వేరోలు అని చెప్పడం జరిగింది. స్వేరోలు ఎవరు కూడా, మేము ఎక్కడ కూడా తక్కువ కాదని,మేము ఇతరుల కంటే భిన్నంగా ఆలోచన చేస్తామని మా లక్ష్యంఉన్నతంగా మేము ఎప్పటికీ కూడా వెనక తగ్గమని కమిట్మెంట్తో ఉండే స్వేరోలు అని తెలియజేశారు. స్వేరోలు ఎందరినో విద్యావంతులుగా తయారూ చేసి స్వేరోలు ఏప్పుడు కూడా ఆరోగ్యంపై దృష్టి పెట్టి ,ప్రే రణ కార్యక్రమం ప్రతి శనివారం చేయాలి. గతంలో ఏం చేశామని ప్రేరణ కార్యక్రమంలో తెలియజేసుకోవాలని చెప్పారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి కళలు కన్నా రాజ్యా న్ని సాధించేది స్వేరోలకు సాధ్యమని చెప్పడం జరిగింది. స్వేరోస్ ఎప్పుడూ కూడా విద్యకు ఎక్కువ అవకాశాలు కల్పిస్తుందన్నారు. ఈ పల్లె బస్తి మిగతా6లో

# ఉద్యోగ భద్రత కల్పించాలి

ఆశా వర్కర్ల నిరసన







తూప్రాన్, మార్చి 30.( జనం సాక్షి): తూప్రాన్ పట్టణం సోమవారం ఆశా వర్కర్ల నినాదాలతో మార్మోగింది. గ్రామీణ ఆరోగ్య సేవలలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశా వర్కర్లు భారీ సంఖ్యలో ఒక్కటై నిరసన ర్యాలీ నిర్వహించి తమ సమస్యలను గట్టిగా వినిపించారు. "ఉద్యోగ భద్రత కల్పించాలి – – పర్మనెంట్ చేయాలి" అంటూ నినాదాలు చేస్తూ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ కొనసాగింది. మిగతా3లో



# ప్రజావాణి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్

మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 30 ( జనం సాక్షి): ప్రజావాణిలో సమస్య పరిష్కారానికి ప్రజలు అందచేసిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల మిగతా3లో

# సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ ద్వారా 219 మొబైల్స్ రికవరీ

జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి, మార్చి 30 (జనం సాక్షి) సెల్ ఫోన్ దొంగతనాలను నివారించేందుకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్ ద్వారా 17 మే 2023న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పేర్కొన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన "మొబైల్ రికవరీ మేళా"లో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సెల్ ఫోన్ బాధితులకు రికవరీ చేసిన మొబైల్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ఎవరైనా మొబైల్ పోగొట్టుకున్నా లేదా దొంగిలించబడినా వెంటనే సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ లో మొబైలు బ్లాక్ చేసి, సంబంధిత పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సూచించారు. దొంగిలించబడిన లేదా



పోగొట్టుకున్న సెల్ ఫోన్ల రికవరీ కోసం గత నెల రోజులుగా జిల్లా ఐటీ సెల్, సైబర్ సెల్, ఎస్-న్యాబ్ సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, ప్రత్యేక దృష్టి సారించి మన రాష్ట్రంతో పాటు పొరుగు రాష్ట్రాలలోని వివిధ మిగతా3లో

# వెల్దుర్తి సహకార సంఘ సర్వసభ్య సమావేశం

వెల్దుర్తి మార్చ్ 30 జనం సాక్షి
సహకార సంఘం పురోగతికి సభ్యుల సహకారం ఎంతో అవసరమని వెల్దుర్తి మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పర్సన్ ఇంచార్జ్ యాకూబ్ అలీ తెలిపారు. సోమవారం వెల్దుర్తి పిఎసిఎస్ వార్షిక మహాజన సభ జరగగా సభ్యులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఇప్పటివరకు 47 పాలకవర్గం వార్షిక మహాసభలను నిర్వహించారని తాను పర్సన్ ఇన్చార్జిగా రెండోసారి సంగం పాలన వ్యవహారాల్లో పాల్గొని సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు సంఘంలోని 438 మంది సభ్యులకు 11.7 కోట్ల స్వల్పకాలిక రుణాలు 1.37 కోట్ల దీర్ఘకాలిక రుణాలు ఇచ్చినట్లు వారి తెలిపారు అలాగే సంఘం ద్వారా ఎరువులు విత్తనాలు ఆయా వ్యాపార సంస్థల నుండి కొనుగోలు చేసి విక్రయించమన్నారు. అలాగే సంఘం ద్వారా మండలంలో 18 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి 2025, 26 లో రబ్బీ, ఖరీఫ్ ,సీజన్లో 6540 మంది రైతుల వద్ద నుండి 31.,13,.751,.60 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తాజా మాజీచైర్మన్ చైర్మన్ తిరుమల అనంతరెడ్డి మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి తన పదవీ కాలంలో నాబార్డ్ ద్వారా కొన్ని కేంద్రాల వద్ద గోదాముల నిర్మాణానికి ప్రతి పాదనలు పంపగా అవి మంజూరు అయ్యాయని త్వరలో పనులను ప్రారం భించి రైతులకు అందుబాటులోకి ఉంచాలని వారు సూచించారు. ఈ కార్యక్ర మంలో సీఈవో అశోక్, సంఘ సభ్యులు తాజా మాజీ డైరెక్టర్లు పాల్గొన్నారు.






## గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండ

### - నూతన గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ చేసిన సర్పంచ్ గుళ్ళ బాలమణి

మక్తల్, మార్చి 30 (జనంసాక్షి) : గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, దాసర్ దొడ్డి గ్రామ సర్పంచ్ గుళ్ళ బాలమణి అన్నారు. సోమవారం మండల పరిధిలోని దాసర్‌దొడ్డి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని అర్హులైన వారికి మొదటి విడతలో ఇల్లు రాని వాళ్ళు ఉంటే రెండో విడతలో తప్పకుండా వస్తాయని గ్రామ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పని చేసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు వడ్వాట్ రంగప్ప, కటికేల్లి తిమ్మయ్య, కటికేల్లి భారతమ్మ, వడ్వాట్ లక్ష్మణ్, మాజీ సర్పంచ్ చిన్నదాసరి నర్సిములు,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు వడ్వాట్ లింగప్ప, గ్రామ పెద్దలు గూళ్లరాజు, శెట్టిపల్లి వెంకటప్ప, పట్వారి నారాయణ, వడ్వాట్ నర్సిములు, లక్ష్మీనారాయణ, చిన్నదాసరి మహాదేవప్ప, మడుగు ఆంజనేయులు, ప్రభాకర్, చిన్నదాసరి గోవింద్, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో మలబార్ గోల్డ్ నూతన నగల షోరూమ్ ప్రారంభం

### - శాంతి నగర్‌లో ఐబీ ఎదురుగా ప్రారంభించిన టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

సంగారెడ్డి టౌన్ మార్చి 30 (జనం సాక్షి) : సంగారెడ్డి పట్టణం లో నూతనంగా ఏర్పాటు చేసిన మలబార్ గోల్డ్ షో రూం ను సోమవారం టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ప్రారంభించారు. నిర్మలా జగ్గారెడ్డి కి స్వాగతం పలికిన షో రూమ్ నిర్వాహకులు, శాలువా కప్పి సన్మానం చేశారు. అనంతరం షోరూమ్‌లో నగలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంగారెడ్డిలో మలబార్ షోరూం ఏర్పాటు చేయడం సంతోషం అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనితా సంతోష్. కౌన్సిలర్ సంగీత మహేష్, నాయకులు కూన సంతోష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.





## అక్రమ ఇసుక రవాణా చేస్తే చర్యలు

అయిజ, మార్చి 30 జనం సాక్షి: ఇసుక డంపులపై వరుస దాడులు. అయిజ మండలం పులికల్ గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంపులను సీజ్ చేసిన అధికారులు. అక్రమ ఇసుక రవాణా చట్టారిత్య నేరమని, ఎవరైనా గ్రామాల్లో ఇసుక డంపును నిలువ చేసినట్లయితే, చట్టరీత్యా చర్య లు తీసుకోవడం జరుగుతుందని, పులికల్లో ఉన్న ఇసుక డంపు 40 ట్రిప్పులు సీజ్ చేసినట్లు అయిజ మండల తాసిల్దార్ తెలిపారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

### - వెటర్నరీ అసిస్టెంట్ సర్జరీ డాక్టర్ ప్రియాంక

కొల్చారం, మార్చి 30, (జనం సాక్షి):
కొల్చారం మండలంలోని పైతర గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని రంగంపేట వెటర్నరీ అసిస్టెంట్ సర్జరీ డాక్టర్ ప్రియాంక నిర్వహించారు. డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ రైతులు తమ పాడి పశువులను గాలికుంటు వ్యాధి నుంచి రక్షించేందుకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని రైతులకు సూచించారు. పాడి పశువులకు గాలికుంటు వ్యాధి సోకితే పాలు తగ్గడం పశువులు బలహీన పడటం వంటి సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. పశువులకు వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే పశు వైద్య అధికారులకు సమాచారం ఇవ్వాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.



## లక్ష్మీపూర్‌లో జాబ్ కార్డు తొలగింపుపై విచారణ



బెజ్జంకి, మార్చి 30 (జనం సాక్షి):
మండల కేంద్రంలోని లక్ష్మీపూర్ గ్రామంలో సోమవారం ఉపాధి హామీ పనుల జాబ్ కార్డులు చనిపోయారు అన్న కారణంతో తొలగించబడిన ఘటనపై బాధితులు గత సోమవారం సిద్దిపేట జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులు సమర్పించారు. ఈ ఫిర్యాదులపై స్పందించిన అధికారులు ఈరోజు లక్ష్మీపూర్ గ్రామానికి చేరుకుని విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా పిఆర్డిపి శ్రీనివాస్ గౌడ్,పిఆర్డి సురేష్, ఎంపీడీఓ ప్రవీణ్,ఏపీవో రాములు,టిఏ నవీన్ పాల్గొన్నారు. విచారణ సందర్భంగా జాబ్ కార్డు దారులు తమ కార్డులు ఎవరు, ఎందుకు తొలగించారో తెలియజేయాలని అధికారు లను కోరారు. దీనిపై స్పందించిన అధికారులు, తొలగించబడిన జాబ్ కార్డులను తిరిగి అందజేస్తామని హామీ ఇచ్చారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి తప్పులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుం టామని తెలిపారు. అనంతరం బాధితులు తమ జాబ్ కార్డులను యథావిధిగా పునరుద్ధరించాలని జిల్లా,మండల అధికారులను కోరారు.

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయించండి



సంగారెడ్డి, మార్చు 30 (జనం సాక్షి) జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో గత రెండు సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ఐ ఎన్ టి యు సి సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఈర్నా భాస్కర్, గుండయ్య సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యకు వినతి పత్ర అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సంగారెడ్డి జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖలో నర్సింగ్ ఆఫీసర్స్, కాంటి జెంట్ వర్కర్స్ మరియు డేటా ఎంట్రీ ఆపరేటర్స్ కాంట్రాక్ట్ పోస్టులు భర్తీ విషయంలో కలెక్టర్ కలవడం జరిగిందన్నారు. రెండు సంవత్సరాలుగా వివిద విభాగలలో పోస్టేల ఖాళ్యాలు రాష్ట్ర కమీషనర్ ఫామిలీ వెల్ఫార్ ఆదేశాలతో తేది ఫిబ్రువం 2024 నోటిఫికేషన్ ఇచ్చి అప్లికేషన్లు స్వీకరించడం జరిగిందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న కొన్ని కేటగిరి పోస్టలు భర్తి చేసి నర్సింగ్ ఆఫీసర్స్, కాంటి మెంట్ వర్కర్స్, మరియు డేటా ఎంట్రీ ఆపరేటర్స్ కాంట్రాక్ట్స్ పోస్టు భర్తి చేయకపోవడంతో 24 గంటలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రములతో 3 షిఫ్టలు నర్సింగ్ ఆఫీసర్స్ విధులు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అలాగే ఎన్‌సిడి నిర్వహించు నర్సింగ్ ఆఫీసర్స్ పోస్టేలు కూడ ఖాళీగా ఉండడంతో ఆంగ్య ఉప కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎం లు, ఎన్‌సిడి విధులు నిర్వహించడానికి పంపించడం ఏమిటని వారు ప్రశ్నించారు. దీంతో ఆయా ఆఫీసర్స్ ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొందని వారు తెలిపారు. ఇటివల సంగారెడ్డి జిల్లాను పైలట్ ప్రాజెక్ట్‌లో భాగంగా సంగారెడ్డి డివిజన్‌ను సెలక్ట్ చేయ డముతో (డిజిటల్ హెల్త్ ప్రొఫైల్)లో విధులు నిర్వహించడానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు తెలిపారు. కలెక్టర్ స్పందించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరగా భర్తీ చేసేలా చూడాలని ఈర్నా భాస్కర్, గుండెయ్యలు కలెక్టర్ కోరారు.

# ఇసుక అక్రమ తవ్వకాలపై చర్యలు : తాసిల్దార్ సహదేవ్



చిలప్ చేడ్,30మార్చి జనంసాక్షి : జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మేరకు మండలంలో ఇసుక అక్రమ తవ్వకాలు రవాణా నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని మండల స్థాయిలో రెవెన్యూ పోలీస్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఒక మొబైల్ టీం ఏర్పాటు చేసుకొని ఇసుక అక్రమ రవాణా వాహనాలు పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా మండల తాసిల్దార్ మాట్లాడుతూ. గ్రామస్థాయిలో గ్రామపంచాయతీ సెక్రెటరీ మొబైల్ టీం ఆక్టివేట్ లో చురుకుగా పని చేయాలని అన్నారు. ఇందులో భాగంగా పంచాయతీ సెక్రెటరీలు మొబైల్ టీంలో లాగిన్ అయ్యి ఇందిరమ్మ ఇళ్లను గుర్తించి ప్రతి ఒక్క ఇందిరమ్మ లబ్ధిదారుకు నర్సాపూర్ సాండ్ బజార్లో ఇసుకను ఇప్పిచ్చేందుకు ఆన్లైన్లో నర్సాపూర్ ఎమ్మార్వోకు లాగిన్ అయ్యి టోకెన్ సిస్టం ద్వారా ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు సాండ్ బజార్లో ఇసుకకు ప్రభుత్వం తరఫున టోకెన్ ఇప్పించే బాధ్యత పంచాయతీ కార్యదర్శులది సాండ్ బజార్లో ఇసుకకు ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ.1193 ఉంటుందని లబ్ధిదారులకు తెలియజేసి ప్రతి పేమెంట్ను ఆన్లైన్ ద్వారా పేమెంట్ చేయాలని అన్నారు. సాండ్ బజార్ నుండి ఇసుకను తరలించేందుకు లబ్ధిదారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని గుర్తు చేశారు.మంజీర పరివాహక ప్రాంతమైన గ్రామాలలోని కొందరు తప్పనిసరిగా మాంజీర వాగులోని ఇసుకను వాడుతామంటే బెషరతుగా వారిని ఖండించి మంజీర నదిలోని ఇసుక ఇంటి నిర్మాణలకు పనికిరాదని గుర్తు చేయాలి లేని యెడల మంజీరా వాగులోని ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని మంజీర పరివాహక గ్రామాల ప్రజలకు గుర్తు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సహదేవ్, ఎంపీడీవో ప్రశాంత్, ఆర్ ఐ సునీల్, ఇన్చార్జి ఎంపీఓ తిరుపతి,ఎస్సై నర్సింలు, ఏపీఎం శ్యామ్ కుమార్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు జిపిఓలు,పాల్గొన్నారు.

## ప్రజావాణి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

నుండి వచ్చిన ప్రజలు నుండి మొత్తం 81 దరఖాస్తులు స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. అందిన ప్రతి దరఖాస్తును నిశితంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పరిష్కార స్వభావం దరఖాస్తు దారునికి తెలియచేయాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు వచ్చే సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి నాటికి పూర్తిగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం సుదూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వస్తున్నారని, వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రాధాన్యతతో స్పందించాలని ఆయన సూచించారు. దరఖాస్తుల పరిష్కారంలో ఎటువంటి పర్యవేక్షణ లోపం ఉన్నా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పీ సీఈవో ఎల్లయ్య,డి. ఆర్.డి. ఓ శ్రీనివాసరావు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలి

ఆశా వర్కర్లు మాట్లాడుతూ ప్రభుత్వానికి చెందిన ప్రతి ఆరోగ్య కార్యక్రమంలో తాము ముందుండి పని చేస్తున్నప్పటికీ తమకు తగిన గుర్తింపు, భద్రత లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గర్భిణీ స్త్రీల పర్యవేక్షణ నుంచి పిల్లల టీకాలు, వ్యాధుల సర్వేలు, అవగాహన కార్యక్రమాలు వరకు ప్రతి దశలో తమ సేవలు కీలకమని తెలిపారు. కరోనా కాలంలో ప్రాణాలకు తెగించి పనిచేసినప్పటికీ ఇప్పటికీ తాత్కాలిక ఉద్యోగులుగానే కొనసాగించడం అన్యాయమని పేర్కొన్నారు. ప్రస్తుతం తాము పొందుతున్న పారితోషికం తక్కువగా ఉండటమే కాకుండా, సమయానికి చెల్లింపులు జరగకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు చెప్పారు. కనీస వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించి, ప్రభుత్వ ఉద్యోగులుగా పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వై. శారద, నవీత, టి. మహేశ్వరి, అర్. లక్ష్మీ, పి. సుజాత, డి. స్రవంతి, రేణుక, పి. పద్మావతి, వెంకటలక్ష్మీ, కె. ఇందిర, కె. లక్ష్మీ, సునీత, లత, రామ, రాణి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.







## కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగే హౌసింగ్ లిస్ట్ జనాభా లెక్కలు తప్పనిసరి

చిలప్ చేడ్,30మార్చి జనంసాక్షి : మండల తహసీల్దార్ సహదేవ్ ఆధ్వర్యంలో 2026 లో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగే జనాభా లెక్కలకు సంబంధి ంచి మే నెలలో జరిగే హౌస్ లిస్టింగ్ కార్యక్రమంలో అన్ని గ్రామాలు ప్రతి ఇంటిని నమోదు చేయాలని గ్రామపంచాయతీ కార్యదర్శులకు,జీపీఓలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రశాంత్, ఎస్సై నర్సింలు, ఎంపీవో తిరుపతి, ఆర్ ఐ సునీల్,మండల కార్యదర్శులు, జీపీవో లు పాల్గొన్నారు.

## మనస్తాపంతో నీటిపారుదల శాఖ ఉద్యోగి ఆత్మహత్య

రేవల్లి, మార్చి 30 (జనంసాక్షి)



గోపాల్ పేట్ మండలంలోని బుద్ధారం గ్రామంలో నీటిపారుదల శాఖ ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై జగన్మోహన్ తెలిపిన వివరాల మేరకు బుద్ధారం గ్రామానికి చెందిన ఆవుల రామస్వామి (52), వనపర్తి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్నారు. సోమవారం ఉదయం తన నివాసంలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. గత కొంతకాలంగా ఆయన కంటి చూపు సమస్యతో పాటు, మానసిక ఆందోళనతో బాధపడుతున్నారు. ఇటీవల గ్రామ పంచాయతీ చేపట్టిన రోడ్డు విస్తరణలో భాగంగా, తన ఇంటి ముందున్న స్థలంతో పాటు, తాను ఎంతో ప్రేమగా పెంచుకున్న చెట్లు పోతాయని ఆయన తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి భోజనం చేయకుండా స్టోర్ రూమ్‌లోకి వెళ్లిన ఆయన, సోమవారం ఉదయం ఐదు గంటల సమయంలో విగతజీవిగా కనిపించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు గోపాల్ పేట్ ఎస్సై జగన్మోహన్ తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన కోఆప్షన్ మెంబర్ల ఎన్నిక



మక్తల్, మార్చి 30 (జనంసాక్షి)

మక్తల్ మున్సిపాలిటీ కో ఆప్షన్ మెంబర్లుగా వల్లంపల్లి లక్ష్మణ్, బుక్కా శంషుద్దీన్, సరస్వతీ బాయి, హషియా బేగం ఎన్నికయ్యారు. సోమవారం రోజు మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కోఆప్షన్ ఎన్నికల్లో జనరల్ కేటగిరీ కింద వల్లంపల్లి లక్ష్మణ్, సరస్వతీ బాయి ఎన్నికకాగా మైనారిటీ కోటా కింద బుక్కా శంషుద్దీన్, హషియా బేగం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరపునుంచి హాజరైన 12 మంది పూర్తి స్థాయిలో మద్దతు పలకడంతో కో ఆప్షన్ సభ్యుల ఎన్నికలో ఎలాంటి ఆటంకం లేకుండా సజావుగా ఎన్నికయ్యారు. అనంతరం ఎంపికైన నలుగురు సభ్యులు వల్లంపల్లి లక్ష్మణ్, సరస్వతీ బాయి, బుక్కా శంషుద్దీన్, హషియా బేగం లకు మున్సిపల్ కమిషనర్ శ్రీరాములు నియామక పత్రాలు అందజే శారు. ఆ తర్వాత మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హను మంతు, వైస్ చైర్ పర్సన్ శైవిరెడ్డితోపాటు మిగతా వార్డు కౌన్సిలర్ లు అందరూ ఎంపికైన వారికి శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కో ఆప్షన్ పదవికి ఎంపిక చేసిన మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి తోపాటు సహకరించిన ప్రతి ఒక్కరికి కో ఆప్షన్ మెంబర్లు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ నాగశివ, మేనేజర్ ఖాదర్ ఖాన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన ప్రజాసంఘాల నాయకులు



అయిజ జనం సాక్షి : అయిజ పట్టణ పలు సమస్యలపై కలెక్టర్‌ని కలిసిన ప్రజాసంఘాల నాయకులు, అఖిలపక్ష కమిటీ నాయకులు అయిజ అఖిలపక్ష కమిటీ నాయకులం గత 3 సంవత్సరాల నుండి నేటి వరకు పట్టణంలో ప్రధాన సమస్యలను ప్రతి ఆరు నెలలకు ఒకసారి కలెక్టర్ దృష్టికి తీసుకపోవడం జరిగిందని, అయినా ప్రభుత్వం నుండి పాలకుల నుండి ఎలాంటి స్పందన లేదని అన్నారు . మళ్లీ ఈ సమస్యలను మీ దృష్టికి తీసుకు వస్తున్నాం, కనక మానవతా దృక్పథంతో మీకున్న అధికారంతో సమస్యలను పరిష్కరిస్తారని కోరుకుంటున్నాశీ అని అన్నారు. అయిజ మున్సి పాలిటీ కేంద్రం రోజురోజుకు జనాభాపరంగా, ఆర్థిక పరంగా అభివృద్ధి చెందుతూనే ఉంది. అయితే పట్టణ అభివృద్ధిలో వెనకబడి ఉందని చాలా స్పష్టంగా కనిపిస్తున్నది. ఐజ పట్టణ కొత్త బస్టాండ్ ప్రాంతం వేల కోట్ల రూపాయల ఆదాయం ఉన్న సిసి రోడ్డు కరివై ఉన్నది. అలాగే ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో 30 పడకల ఆసుపత్రిని నిర్మించారు. ఇప్పటివరకు ప్రారంభానికి నోచుకోలేక రోగులు ప్రైవేటు దావకానలకు వెళ్లి వేలకు వేల రూపాయలు చెల్లించి రావాల్సివస్తుంది. అలాగే పట్టణంలో బస్తీ దావకానలను నిర్మించారు. వాటిని ప్రారంభించలేదు. అలాగే అంబేద్కర్ విగ్రహం సర్కిల్‌లో ముందున్న సామూహిక మార్కెట్ సముదా యాన్ని గత ప్రభుత్వం హడావిడిగా ప్రారంభించారు. కానీ అది ఇంత వరకు ప్రజలకు వినియోగములో లేదని మీకు మళ్లీ ఒకసారి గుర్తు చేస్తున్నాం. కనుక ఈ సమస్యలపై మీరు వెంటనే స్పందించి సకాలంలో వీటన్నిటిని కూడా ప్రజలకు వినియోగం లోకి తీసుకొస్తారని కోరారు. పలు సమస్యలపై దృష్టి సారించి ప్రజలకు వినియో గంలోకి తీసుకొనిరా వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయ కులు ఆంజనేయులు, ఎస్పీ హనుమంతు, మున్సిపల్ కౌన్సిలర్ యోగేంధర్, కాంగ్రెస్ నాయకులు మైనర్ బాబు, ఉప్పల దేవన్న, బేడ బుడగ జంగం జిల్లా అధ్యక్షులు అశ్వ మారెప్ప, గాజుల వెంకటేష్, భాస్కర్ భీమ్ ఆర్మీ నాయకులు మాచర్ల ప్రకాష్, బీఎస్పీ నాయకులు, ఎస్ రాజు, మోజెస్, పచ్చర్ల రాజు, కొత్తపల్లి జమ్మన్న, విశ్రాంత ఉద్యోగులు ప్రభాకర్, ప్రకాష్ పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్‌లో సత్యసాయి చలివేంద్రం ప్రారంభం

**- గత 38 సంవత్సరాలుగా వేసవిలో చలివేంద్రం కొనసాగుంపు**

సత్యసాయి సేవా సమితి కన్వీనర్ కే.బాలరాజ్

నాగర్ కర్నూల్, మార్చి 30 (జనంసాక్షి): నాగర్ కర్నూల్ సత్యసాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో గత 38 సంవత్సరాలుగా ఆర్టీసీ బస్టాండ్ నందు ప్రయాణికుల దాహార్తి వేసవి కాలం లో తీర్చుటకు సత్యసాయి చలివేంద్రంను సోమవారం నాడు మున్సిపల్ వైస్ చైర్మన్ బాదం రమేష్, ఆర్టీసీ డిపో మేనేజర్ ఏ.యాదయ్య లు ప్రారంభించారు. వైస్ చైర్మన్ బాదం రమేష్ మాట్లాడుతూ, సామాజిక సేవలో సత్యసాయి సంస్థలు ముందుంటాయని వారి సేవలను ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగపడటం హర్షించదగ విషయమని అన్నారు. డిపో మేనేజర్ యాదయ్య మాట్లాడుతూ, జిల్లా కేంద్రంలో వివిధ ప్రాంతాల నుండి ప్రయాణిస్తున్న భక్తులకు వేసవిలో చలివేంద్రం ప్రయాణికుల దాహార్తిని తీరుస్తుందని అన్నారు. సత్యసాయి సేవలు ప్రయాణికులు ఉపయోగకరమని అన్నారు. సత్య సాయి సేవా సమితి కన్వీనర్ కే.బాలరాజ్ మాట్లాడుతూ, పట్టణంలోని తొమ్మిది జోన్ల సత్యసాయి భక్తులచే నేటి నుండి జూన్ నెల వరకు ప్రతిరోజు కుండలలో ఉంచిన చల్లని మినరల్ శుద్ధి నీటిని ఉదయం నుండి సాయంత్రం వరకు చలివేంద్రంలో సాయి భక్తులచే ప్రయాణికులకు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్ అధ్యక్షులు హాకిం విశ్వ ప్రసాద్, ట్రస్ట్ కార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్య, పట్టణంలోని సత్యసాయి తొమ్మిది జోన్ల బాధ్యులు, సత్యసాయి యువత, మహిళ, భజన మండలి కన్వీనర్లు, బాల వికాస్ గురువులు సత్యసాయి భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





## మృతుడి కుటుంబానికి అండగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్

కల్వకుర్తిరూరల్,మార్చి 30,(జనంసాక్షి): కల్వకుర్తి నియోజకవర్గం,కల్వకుర్తి మున్సిపాలిటీకి చెందిన ఆర్యవైశ్యఅల్లంపల్లి శ్రీనుఅనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని ఆర్య వైశ్య సంఘం నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు,పిల్లల చదువుకు సహాయం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం కల్వకుర్తి మండలం అధ్యక్షులు గంధం ప్రసాద్,ఆర్య వైశ్య సంఘం జిల్లా నాయ కుడు దాచపల్లి శ్రీనివాసులు, ఉప్పల వెంకటేష్ సైన్యం దారమోని గణేష్,ఐలా శేఖర్ గౌడ్,ఆర్య వైశ్య సంఘం నాయకులు పోల నరేష్, ఆకారం శివ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ బ్రిడ్జిపై నుంచి దూకి వ్యక్తి మృతి



కృష్ణ, మార్చి 30 (జనం సాక్షి): కృష్ణ మండలం గుడెబల్లూర్ గ్రామ శివారులోని వాసునగర్‌కి చెందిన ముదు నూరి సుబ్రహ్మణ్యం (47) అనే వ్యక్తి సోమవారం కృష్ణ బ్రిడ్జి పై నుంచి దూకి మృతి చెందాడు. పాల వ్యాపారం చేసే ఆయన రోజు తెల్లవారుజామున జామున 03:30 నిమిషాలకు కృష్ణ బ్రిడ్జిపై నుంచి పడి తలకు బలమైన గాయమై మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం వాహ నంలో మక్తల్ ఆస్పత్రికి తరలించారు. మృతుడి భార్య ముదునూరి సంధ్యారాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కృష్ణ ఎస్సై నవీద్ తెలిపారు.

## గ్రామాలలోనాణ్యత లోపిస్తున్న సిసి రోడ్లు

మల్దకల్ మార్చి 30 (జనంసాక్షి)

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని ఆయా గ్రామాలలో చేపడు తున్న సిసి రోడ్ల నిర్మాణ పనులు నాణ్యత లోపిస్తున్నాయని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణం పనులు కొన్ని కాలాల పాటు ఉండాల్సిన రోడ్లు నామమాత్రంగా సంవత్సరం కల్లా కంకర తేలి పాడైపో తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. సీసీ రోడ్ల నిర్మాణ పనులలో ఇసుక కంకర డ్రస్టర్ వేయాల్సి ఉండగా కేవలం సిమెంటు కంకర,డస్టర్ మాత్రమే వేసి పనులు చేస్తున్నారు. ఈ నెలాఖరులోగా సీసీ రోడ్డు పనులు పూర్తి చేసి చేయా ల్సింది. గుత్తేదారులు నాసిరకమైన రోడ్డు పనులు చేయడం వల్ల ఎక్కువ రోజులు గ్రామాల్లో పనులు ఉండడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సిసి రోడ్డు పనులు గుత్తేదారులు, కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా చేస్తున్నారని ప్రజలు ఆరోపించారు. క్యూరింగ్ సక్రమంగా చేయకపోవడం వల్ల ఎండలకు రోడ్లన్నీ పగలు ఇచ్చుకుంటున్నాయి. మండలం లోని అన్ని గ్రామాల్లో సిసి రోడ్లపై అధికారులు పర్యవేక్షణ చేసి నాణ్యతంగా రోడ్లు వేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



## నర్సింగ్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో సూపర్డెంట్ డాక్టర్ ఉషారాణి, హెడ్ నర్స్ కృష్ణవేణికి ఘన సన్మానం



నాగర్ కర్నూల్, మార్చి 30 (జనంసాక్షి) : ఇటీవల దేశవ్యాప్తంగా నవజాత శిశు ఆరోగ్య సేవలు అందించడంలో ఎంపికైన 8మంది ప్రముఖ పిడియాట్రిక్ విభాగంలో నియోకన్ ఫెలోషిప్ 44 వార్షి కోత్సవం కలకత్తాలో జరిగిన జాతీయ సదస్సులో అవార్డు పొందిన నాగర్ కర్నూల్ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ తోట ఉషారాణికి, ఇటీవల పదోన్నతి పొందిన కృష్ణవేణికి జిల్లా నర్సింగ్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో సోమవారం నాడు ప్రభుత్వ సాధారణ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారిని శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్జికల్ విభాగాధిపతి డాక్టర్ ఆర్. రఘు, ఆర్.ఎం.ఓ డాక్టర్ ఏ.రోహిత్, నర్సింగ్




సూపరింటెంట్లు మంజుల, పెర్సీ సుమన్, హెడ్ నర్సులు అమృత, పద్మ, నర్సింగ్ ఆఫీసర్ల జిల్లా అధ్యక్షులు జానకి దేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ఆనంద్, నర్సింగ్ అధికారులు సరస్వతి, అనురాధ, సునీత, కేశవ్, అంజి, సునీత ఇతర నర్సింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఓం పార్వతి పరమేశ్వర జాతర మహోత్సవం



కృష్ణ, మార్చి 30 (జనం సాక్షి) మండలం చేగుంట గ్రామంలో వెలసిన ఓం పార్వతి పరమేశ్వర స్వామి పీఠాధిపతి క్షీర లింగేశ్వర స్వామివారి ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా మహా రథోత్సవం జరిగింది. రథోత్సవాన్ని భక్తులు మధ్య లాగారు. పరిసర గ్రామాల ప్రజలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి రథోత్సవాన్ని తిలకించి దర్శించుకున్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

**- కలెక్టర్ ప్రతీక్ జైన్**



నారాయణపేట జిల్లా బ్యూరో మార్చి 30(జనం సాక్షి): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదు లను సత్వరమే పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. కలెక్టర్ సోమ వారం ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్ర మానికి ఆయన హాజరయ్యారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను కలెక్టర్ కు సమర్పిం చగా, ప్రజల ఫిర్యాదులను సమస్యలను సావధానంగా విన్న కలెక్టర్ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 45 ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఎన్నికల్లో న్యాయవాది విజయకుమార్ విజయం



అయిజ జనం సాక్షి : గద్వాల బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా అయిజ పట్టణానికి చెందిన న్యాయవాది ఎన్. విజయ్ కుమార్ ఘన విజయం సాధించారు. గద్వాల బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఉపాధ్యక్షుడిగా ఎన్.విజయ్ కుమార్ విజయం సాధించినందుకు ఐజ పట్టణ శ్రేయోభిలాషులు కుటుంబ సభ్యు లందరూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ విజయానికి సహకరించిన ప్రతి ఒక్క న్యాయవాదులకు, మిత్రులకు, పెద్దలకు మరియు శ్రేయోభి లాషులకు విజయకుమార్ ధన్యవాదాలు తెలియజేశారు.

# ఇంటర్ పూర్తయిన విద్యార్థులకు నెలరోజుల ఉచిత ఇంటర్న్‌షిప్

**- ప్రిన్సిపల్ డాక్టర్ గీతాంజలి**

నాగర్ కర్నూల్, మార్చి 30 (జనంసాక్షి): ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆర్ట్స్ మరియు కామర్స్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఉచిత ఇంటర్న్‌షిప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. గీతాంజలి తెలిపారు. విద్యార్థు లలో వృత్తి నైపుణ్యాలు, కమ్యూనికేషన్ సామర్థ్యాలు, వ్యక్తిత్వ వికాసం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించేందుకు ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఇంటర్న్‌షిప్‌లో కమ్యూనికేషన్ స్కిల్స్, కృత్రిమ మేధస్సు ఏ.ఐ. (ఏఐ) సహాయంతో ఎమ్మెస్ ఆఫీస్ (ఎమ్మెస్ ఆఫీస్) బేసిక్స్, వ్యక్తిత్వ వికాసం, అలాగే తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ భాషలు మరియు సాహిత్యంపై శిక్షణ అందించబడుతుంది. ఇంటర్మీడియట్ తాజాగా లేదా గత సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థులు ఈ కార్యక్రమానికి అర్హులు. శిక్షణ కార్యక్రమం ఏప్రిల్ 1 నుండి ఏప్రిల్ 30 వరకు ప్రతిరోజూ ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు నాగర్‌కర్నూల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళా శాల (ఆర్ట్స్ & కామర్స్), శ్రీపురం రోడ్‌లో నిర్వహించబడుతుంది. ఆసక్తి గల విద్యార్థులు కళాశాలను సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకో వాలని నిర్వాహకులు సూచించారు. పరిమిత సీట్లు మాత్రమే అందు బాటులో ఉన్నందున ముందస్తుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో ఉపాధి అవకాశాలకు సిద్ధమవడంతో పాటు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశం లభిస్తుందని



ప్రిన్సిపాల్ గీతాంజలి పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 6302057411, 81792 26268 నంబర్ లను సంప్రదించాలని తెలిపారు.

# ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు ధర్నా




నారాయణపేట మార్చి 30(జనం సాక్షి): నారాయణపేట విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయం ముందు టి.వి.ఏ.ఈ..జే.ఏ.సి. పిలుపు మేరకు రెండవ సారి సోమవారం ఆర్టీజన్ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో తమ సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్క కార్మికుడు కృషిచేయాలని పిలుపునిచ్చారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించే వరకు ధర్నాను విరమించేది లేదని కార్మికుల ఆవేదన వెలిబుచ్చారు. గత ప్రభుత్వం ఆర్టిజన్ కార్మికులుగా నామకరణం చేసి ఒకే సంస్థలో రెండు జీవోలు ప్రవేశపెట్టిందన్నారు. ఈ ఆర్టిజన్ కార్మికులకు గత తొమ్మిది సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న పదోన్నతులు లేక, చాలీచాలని జీతంతో జీవితాన్ని వెళ్ళ కొస్తున్నామని ఈ ధర్నాలో కార్మిక సంఘం నాయకులు నర్సింలు, వినోద్, లక్ష్మీకాంత్, మహమ్మద్ పాషా, జే.వెంకటేష్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖను నమ్ముకొని 30 ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న, ప్రభుత్వం తమను చిన్నచూపు చూస్తుందని ఆర్టిజన్ కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం బ్రిటిష్ కాలం నాటి చక్కెర ఫ్యాక్టరీలో ఉన్న ఒక జీవోను తీసుకువచ్చి ఈనాడు ప్రత్యేక నైపుణ్యం కలిగిన ఆర్టీజన్ లను ఈ కొత్త పదాన్ని తీసుకువచ్చి తమకు అంటగట్టి తమ జీవితాలను కొల్లగొట్టిందని కార్మికులు తమ బాధను వెళ్ళగక్కారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా నలుమూలల నుండి ఆర్టిజన్ కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో బాల్ రాజు, రమేష్, సురేష్, నరసింహ, తాజుద్దీన్, మైనుద్దీన్, నరేష్, మిగిలిన 70 మంది కార్మికులు ఇందులో పాల్గొన్నారు. నారాయణపేట జిల్లా 327 యూనియన్ నాయకులు మద్దతు తెలిపారు. నారాయణపేట విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయం ముందు ఆర్టిజన్ కార్మికుల నిర్వహించిన ధర్నాకు నారాయణపేట 327 నాయకులు మహమూద్, కే.ఎల్.శ్రీనివాస్, నర్సిములు , మహమ్మద్ పాషా లు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మహిమూద్ మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మికులు న్యాయమైన డిమాండ్ల కోసం వారు పోరాడుతున్నారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు ప్రభుత్వం నుండి రావలసిన ఏపీ ఎస్ఈబి రూల్స్ కార్మికులకు వర్తింపజేసే విధంగా ప్రభుత్వం ఆదేశించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే వారి విద్యా అర్హతను పదోన్నతులు సైతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆర్టిజన్ కార్మికులు శాశ్వత ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నారని ఆయన చెప్పారు. కావున వారు రిటర్మెంట్ అయిన తర్వాత ఎలాంటి బెన్ ఫిట్ లేకుండానే చాలామంది కార్మికులు పదవి విరమణ అయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 30 ఏళ్లుగా విద్యుత్ శాఖలో విధులు నిర్వహించిన సగటు కార్మికునికి ప్రభు త్వము నుండి రావాల్సిన గ్రాడ్యుటీ అమౌంట్ను కచ్చితంగా ప్రతి ఒక్క కార్మికునికి వచ్చే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని ఆయన దుయ్యబట్టారు. న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, విద్యుత్ శాఖ మంత్రివర్యులు సైతం కసరత్తు చేయాలని ఆయన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం : ఎస్సై

కృష్ణ, మార్చి 30 (జనం సాక్షి): డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని కృష్ణ మండలం ఎస్సై నవీద్ అన్నారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు 99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్ర మంలో భాగంగా సోమవారం కృష్ణ మండలంలోని కృష్ణ, గుడెబల్లూరు, హిందూపూర్, కున్సీ గ్రామాల్లో డ్రగ్స్ వ్యతిరేకంగా విస్తృత అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, యువత కు డ్రగ్స్, గంజా యి వంటి మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. కార్య క్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించి, డ్రగ్స్ వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్సై నవీద్ మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద డ్రగ్స్ కార్యకలాపాలపై వెంటనే స్పందించి, టోల్ ఫ్రీ నెంబర్ 1908 లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని కోరారు. స్టేట్ ఈగల్ ఫోర్స్ ఎస్సై సందీప్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు లోనుకాకుండా తమ లక్ష్యాలను చేరుకోవడానికి కృషి చేయాలని, సమాజంలో డ్రగ్స్ నిర్మూలనకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. అలాగే, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా అనుమానాస్పద లక్షణాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏంఈఓ నిజాముద్దీన్, ఉపాధ్యాయులు, యువత,



విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని డ్రగ్స్ వ్యతిరేకంగా తమ మద్దతును తెలియజేశారు. డ్రగ్స్‌కు నో చెప్పండి – ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దాం" అనే నినాదంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, అధికారులు వార్డ్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో చైల్డ్ సేఫ్టీ ఆంటీ డ్రగ్ డ్రైవ్

మాగనూర్ (జనం సాక్షి): మాగనూరు మండల పరిధిలో వివిధ గ్రామాలలో తేదీ 30.03.2026 రోజు వాడ్వాట్, మగనూరు ,కొత్తపల్లి, నేరడగం గ్రామాల్లో మన తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పిల్లల భద్రత డ్రగ్స్‌కు అడ్డుకట్ట (చైల్డ్ సేఫ్టీ ఆంటీ డ్రగ్ డ్రైవ్) కార్యక్రమాన్ని ఆయా గ్రామాలలో నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంను "డ్రగ్స్" రహిత తెలంగాణగా మార్చడానికి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఈగల్ టీం సబ్ ఇన్స్పెక్టర్ పరమేశ్వర్ గారు, మాగనూరు మండల మండల ఎస్ఐ అశోక్ బాబు, మాగనూర్ మండల ఎంఆర్ఓ సురేష్ ఎంపిడిఒ, శ్రీనివాస్, ఎంఇఒ గణేష్ సింగ్, విజయవంతం చేశారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- ఎంపీడీవో శ్రీనివాసులు
- సేంద్రీయ ఎరువులతో అధిక దిగుబడులు



తెలకపల్లి మార్చి 30, (జనం సాక్షి): పర్యావరణ, పరిసరాల పరిరక్షణ అందరూ బాధ్యతగా తీసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాసులు, సి ఎల్ ఆర్ విద్యాసంస్థ కరస్పాండెంట్ వి రాజ మహేందర్ రెడ్డిలు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సి ఎల్ ఆర్ బీ ఎడ్ విద్యార్థులు ఈ కో క్లబ్ లో భాగంగా మండల పరిధిలోని రాకొండ గ్రామంలో పర్యా వరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత, సేంద్రీయ ఎరువుల తయారీ వాడకం, తడి చెత్త పొడి చెత్త పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు బీఈడీ విద్యార్థులకు ఫీల్డ్ వెరిఫికేషన్ చేయ ంచి సేంద్రియ ఎరువులు వలన అధిక దిగుబడులు సాధించి నేల సారవంతం అవుతుందని తెలిపారు. వర్మి కంపోస్టు , ప్లాస్టిక్ వల్ల కలుగు నష్టాలు, తడి చెత్త పొడి చెత్తను వేరు చేసే విధానం గురించి అవగాహన కల్పించారు. కో ఆర్డినేటర్ ఉషన్న, సి ఎల్ ఆర్ విద్యాసంస్థ కరెస్పా ండంట్ ఉండ్యాల రాజమహేందర్ రెడ్డి, ఎంపీ ఓ వెంకట్, సేంద్రీయ వ్యవసాయ రైతు రమణారెడ్డి, గ్రామ సర్పంచ్ బిజ్జ స్వామి, మండల మాజి వైస్ ఎంపీపీ నరేందర్ గౌడ్, గ్రామ కార్యదర్శి అనిత అధ్యాపకులు డాక్టర్ కె వెంకటేశ్వర్లు, చంద్రకళ, వెంకటేష్, ప్రకాష్ రెడ్డి, సందీప్ కుమార్, రాఘవేందర్, కొండల్ రెడ్డి పాల్గొన్నారు.

## పేట బార్‌లో మళ్ళీ అదే టీం విజయం

నారాయణపేట మార్చి30(జనం సాక్షి): నారాయణపేట బార్ అసోసియేషన్ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. ఈ ఎన్నికల్లో మళ్లీ అదే పాత టీం విజయం సాధించింది. అధ్యక్షుడుగా దామోదర్ గౌడ్ రాజేశ్వర్ గౌడ్ పై 6 ఓట్లు మెజారిటీతో గెలుపొందారు. ఉపాధ్యక్షుడుగా. నందు నామాజీ శివరాజ్ పై 9 ఓట్లతో గెలిచారు. ప్రధాన కార్యదర్శి గా చెన్నారెడ్డి రఘువీర్ యాదవ్ పై 23 ఓట్లతో గెలిచారు. సహాయ కార్యదర్శిగా అమెరొద్దీన్ వాహబ్ పై 37 ఓట్లతో విజయం సాధించారు. వరుసగా బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షు డుగా నందు నామాజీ 8వ సారి విజయం సాధించారు.





## బత్తుల రాజు గౌడ్‌కు ఆత్మీయ సత్కారం

జడ్చర్ల, మార్చి 30 (జనంసాక్షి): మహబూబ్ నగర్ జిల్లా బార్ అసోసియేషన్ కోశాధికారిగా ఎన్నికైన జడ్చర్ల పట్టణానికి చెందిన న్యాయవాది బత్తుల రాజు గౌడ్‌ను ఆదివారం ఆయన మిత్ర బృందం ఘనంగా సన్మానించారు. బాదేపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన అతని పదవ తరగతి స్నేహితులు ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తమ బాల్య మిత్రుడు జిల్లా స్థాయి పదవిని చేపట్టడం గర్వకారణమని వారు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మిత్రులు ఆబిద్, ఫయీజ్, రాఘవేందర్ గౌడ్, నాగేశ్వర్ జీ, రామాంజనేయులు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## రేకుల డబ్బాలను తొలగించే విషయంలో డబ్బా ఓనర్లకు భరోసా ఇచ్చిన మంత్రి వాకిటి శ్రీహరి



అమరచింత ఆత్మకూరు, మార్చి 30 (జనం సాక్షి) : ఆత్మకూర్ మున్సిపాలిటీ కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందర ఎంపీడీవో ఆఫీస్ ముందర మార్కెట్ యాడ్ ముందర, ఉన్న రేకుల షాపులను తీసివేయాలని గత వారం రోజులుగా ఆత్మకూరు మున్సిపల్ పాలకవర్గం ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ ఈ యొక్క స్థలంలో రోడ్డు విస్తరణ పనులు జరుగుతాయని అందుకు నిర్మించుకున్న రేకుల డబ్బాలను తీసివేయాలని డబ్బా ఓనర్లకు ఆదేశించారు. కనుక ఈ సందర్భంగా సోమవారం మంత్రి క్వార్టర్స్‌లో డబ్బా ఓనర్లు కలిసి మా డబ్బాలను తీసుకొనుటకు కొంత సమయంతో పాటు మా బతుకుతెరువుపై మరో మార్గం చూపించి మా డబ్బాలను తీసివేయాలని డబ్బా ఓనర్లు మంత్రి వాకిటి శ్రీహరిని కోరారు. అందుకు మంత్రి వాకిటి శ్రీహరి సానుకూలంగా స్పందించి కొంత సమయం ఇచ్చే విధంగా ఆల్టర్నేట్ స్థలాన్ని కూడా చూపించే టట్టు మున్సిపల్ కమిషనర్, పాలకవర్గానికి తెలియజేస్తారని ఆయన అన్నారు. రోడ్డు విస్తరణ పనులు స్టార్ట్ అవుతున్నాయని తెలిసిన వెంటనే మేమే స్వచ్ఛం దంగా షాపులను తీసివేసి అభివృద్ధి పనులకు సహకరిస్తామని మంత్రితో అన్నారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరికి ప్రత్యేక అభినందనలు తెలిపిన డబ్బా ఓనర్లు.

## ఆరెగూడెం గ్రామంలో మేకల సంత వేలం

వెల్దుర్తి మార్చ్ 30 జనం సాక్షి
వెల్దుర్తి మండలంలో గల ఆరెగూడెంగ్రామంలో మేకల సంత వేలం లో ఏర్పాటు చేయగా ఆ గ్రామ సర్పంచ్ చైతన్య హనుమంత్ రెడ్డి సమక్షంలో నిర్వహించారు . గ్రామ సమీపంలో గత పాలకవర్గం మేకల సంతను ఏర్పాటు చేయగా ఆసంత లో దైబజార్ నిర్వహణకు వేలంపాటకు వేయగా గ్రామానికి చెందిన చాకలి నరసింహులు 61,500 వేలంపాటలో తై బజార్ను దక్కించుకున్నారు. వేలం పాటలో ఇద్దరు పాల్గొనగా రూ 10,000 అడ్వాన్స్ చెల్లించి వేలంపాటలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ నవీన్ రెడ్డి పంచాయతీ సెక్రెటరీ పంచాయతి సెక్రటరీ అశోక్ కుమార్ మాజీ సర్పంచ్ పాల్వంచ శేఖర్ ఉప సర్పంచ్ దుర్గయ్య పాలకవర్గ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# అక్రమంగా మొరం తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి





పుల్కల్ మార్చి, 30 (జనం సాక్షి):
సంగారెడ్డి జిల్లా సింగూరు ప్రాజెక్టు బ్యాక్ వాటర్ నుంచి, అలాగే రైతుల పంట పొలాల నుంచి అక్రమంగా మొరం తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు హర్షద్ సోమవారం తాహసిల్దార్‌కు ఫిర్యాదు చేశారు. గత కొన్ని రోజులుగా టిప్పర్లతో అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. ఈ విషయంపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకో లేదన్నారు. అధికారం తమ చేతుల్లో ఉంది అనే భావనతో మంతూరు శివారులో ఉన్న పొలం చేనుకు ఈ మట్టిని తరలిస్తున్నారు. రైతులు ఎంత అడ్డుకున్న వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ, వారి స్వంత పంట పొలాల నుంచి సైతం మట్టిని తీసుకెళ్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే అడ్డుకుని తీరాలన్నారు. లేనిపక్షంలో గ్రామానికి చెందిన రైతులందరి తో కలిసి జిల్లా కలెక్టరేట్ ముందర ధర్నా చేసేందుకు సైతం వెనకాడబోయేది లేదని హెచ్చరించారు.

## ఆన్లైన్లో ఇసుక సరఫరా

- తప్పుదారి పట్టిస్తే చర్యలు తప్పవు
- తాసిల్దార్ శ్రీనివాస్



వెల్దుర్తి మార్చ్ 30 జనం సాక్షి
ప్రభుత్వం ఇసుక అక్రమ రవాణాను అడ్డుకట్ట వేసేందుకు కొత్త నిబంధనలు తెచ్చిందని మండల తహసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు సోమవారం సర్పంచ్లు పంచాయతీ కార్యదర్శులు జిపిఓలతో మండల పరిషత్ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. తాసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇకనుండి ఇసుకను అవసరం ఉన్న వారందరికీ ప్రభుత్వ ఆదేశాల మేరకు నేరుగా అందించేందుకు ఓ జీవోను తెచ్చింది అన్నారు. ఇకనుండి ఇసుక అందుబాటులో ఉంటే మైనింగ్ ద్వారా నేరుగా అందించేందుకు ఓ క్యూబిక్ మీటర్ రూపంలో ప్రభుత్వం నిర్ణయించిన ధరకు డబ్బులు చెల్లించి ఇసుకను తీసుకువెళ్లవచ్చని తాసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర ఇంకా తమకు సర్క్యులర్ రాలేదని తాసిల్దార్ అన్నారు ఇకనుండి ఇసుక విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని గ్రామస్థాయి అధికారులు తప్పులు చేస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు ఈ సమావేశంలో ఎంపీడీవోఉమాదేవి ఎం పి ఓ నవీన్ రెడ్డి ఆర్ఐ నర్సింగ్ యాదవ్ ఆయా గ్రామాల సర్పంచులు గ్రామ కార్యదర్శిలు జిపిఓ లు పాల్గొన్నారు.

# పల్లె బస్తీ నిద్ర స్వేరోలకు ఒక లక్ష్యం



కార్యక్రమానికి మార్లబీడు గ్రామంలో తెలంగాణ రాష్ట్రంలో కూడా ఇంత పెద్ద ఎత్తున జన సమీకరణ వచ్చి విజయవంతం చేసినందుకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు జోగులాంబ గద్వాల జిల్లా స్వేరోస్ కమిటీ సభ్యులకు మార్లబీడు గ్రామ ప్రజలకు ఇతరులకు కూడా ప్రత్యేకంగా జై భీములు తెలిపారు. స్వేరో ఐడియాలజీ భవిష్యత్ కాలంలో కచ్చితంగా విజయం సాధించి స్వేరోలుగా కచ్చితంగా విజయం సాధించాలని చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర స్వేరోస్ కమిటీ సభ్యులు జోగులాంబ గద్వాల జిల్లా స్వేరోస్ కమిటీ సభ్యులు మార్లబీడు గ్రామ ప్రజలు,సీనియర్స్ స్వేరోస్, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 30 (జనం సాక్షి):
మెదక్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలను కల్పించుటకు 2-4-2026, గురువారం రోజున మెదక్ ప్రైవేట్ ఐటిఐ (విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదురుగా)లో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట 30 నిమిషాల వరకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అపోలో ఫార్మసీ సంస్థలో హైదరాబాద్ నందు పనిచేయుటకు అర్హతలు ఉన్నవారు హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాల కోసం 8247656356 నంబర్ను సంప్రదించాలన్నారు.



## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాసభ

చిలప్ చేడ్,30మార్చి జనంసాక్షి :- మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పిఏసిఎస్ ఆధ్వర్యంలో సోమవారం నాడు మహాజన సభ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి స్పెషల్ ఆఫీసర్ రాజ్ కిరణ్, సీఈఓ దత్తాత్రి, నేతృత్వంలో జరిగిన ఈ సభలో గత ఏడాది కాలంలో జరిగిన ఆర్థికలావాదేవీలను సభ్యుల ముందు ఉంచారు. సంఘం సాధించిన పురోగతిని వివరించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ రాజ్ కిరణ్ మాట్లాడుతూ. మన సహకార సంఘం పరిధిలో ఉన్నటువంటి పెట్రోల్ పంపులు తిరిగి కొనసాగే విధంగా ప్రయత్నిస్తామని దానికి సంబంధించిన రికార్డులను పరిశీలించి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి తిరిగి ప్రారంభించే విధంగా చూస్తామని అన్నారు. అర్హులైన ప్రతి రైతు సహకార సంఘం సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సహకార సంఘ మాజీ చైర్మన్ ధర్మారెడ్డి, గ్రామ సర్పంచ్ బెస్త దుర్గ చలం,సహకార సంఘం సిబ్బంది నర్సింలు, రాజు, మల్లేశం,పాలకవర్గ సభ్యులు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చరవాణులు .. అందజేత

పాపన్నపేట, మార్చి 30 (జనంసాక్షి) :
చరవాణు లను రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు ఎస్ఐ సార శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. సోమవారం ఠాణాలో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ ప్రదేశాల్లో పోగొట్టుకున్న 10 చరవాణు లను బాధితులకు అందజేశారు.
ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. ఇది వరకు వివిధ ప్రాంతాలలో 485 చరవాణులు పోగొట్టుకోగా,ఇప్పటికీ 92.44 శాతం 449 రికవరీ చేసి బాధితులకు అందజేశామన్నారు.



# సమస్యలపై నిర్భయంగా ఫిర్యాదు చేయండి

## ప్రజావాణి కార్యక్రమంలో పిర్యాదులను స్వీకరించిన అదనపు జిల్లా ఎస్పీ ఎస్. మహేందర్

మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 30 (జనం సాక్షి ): సమస్యలపై ప్రజలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని అదనపు ఎస్పీ ఎస్ మహేందర్ అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు జిల్లా ఎస్పీ ఎస్. మహేందర్ ప్రజల నుండి పిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని పలు గ్రామాల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలు, వివాదాలు, పోలీసు సంబంధిత ఇబ్బందులను అదనపు ఎస్పీకి నేరుగా వివరించారు.
ఈ సందర్భంగా ప్రతి ఫిర్యాదుదారునితో అదనపు ఎస్పీ వ్యక్తిగతంగా మాట్లాడి, వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. అందిన పిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్‌ఇన్‌స్పెక్టర్లకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొన్ని కేసుల విషయంలో సంబంధిత ఎస్‌హెచ్‌ఓలతో ఫోన్‌లో మాట్లాడి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. అదనపు ఎస్పీ శ్రీ ఎస్. మహేందర్ మాట్లాడుతూ, పోలీస్ శాఖ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, ఎలాంటి పైరవీలు అవసరం లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలని సూచించారు. చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు నిర్భయంగా తమ సమస్యలను వెల్లడించాలని, పోలీస్ వ్యవస్థ పూర్తిగా ప్రజల కోసమేనని స్పష్టం చేశారు.



ప్రజావాణి కార్యక్రమం ద్వారా ఇప్పటికే అనేక సమస్యలు పరిష్కారమై, ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం మరింత పెరుగుతోందని అదనపు ఎస్పీ పేర్కొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి





మిడ్జిల్ మార్చి 30 (జనం సాక్షి)
డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలంగాణ ఈగల్ టీ డిఎస్పి శంకర్ యాదవ్. అన్నారు. సోమవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా పిల్లల భద్రత డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మిడ్జిల్ మండలంలోని వస్పుల, చిల్వేరు,వాడ్యాల,మిడ్జిల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈగల్ ఫోర్స్ డీఎస్పీ శంకర్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో డ్రగ్స్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో యువత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. డ్రగ్స్ వద్దు ఆటలు ముద్దు అనే నినాదాన్ని విద్యార్థులు ఆచరణలో పెట్టాలని సూచించారు. క్రికెట్ ఫుట్బాల్ వాలీబాల్ వంటి క్రీడలతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని చెడు అలవాట్లకి దూరంగా ఉండవచ్చని చెప్పారు. డ్రగ్స్ బారిన పడితే జీవితమే నాశనం అవుతుందని హెచ్చరించారు. హైదరాబాదులో డ్రగ్స్ కారణంగా దారితప్పిన విద్యార్థుల సంఘటనలను ఉదాహరణగా వివరించి అలాంటి పరిస్థితులు ఎవరికి రాకుండా ముందుగానే జాగ్రత్తగా పడాలని సూచించారు. ఎవరైనా డ్రగ్స్ కు సంబంధించిన అనుమానస్పద విషయాలు గమనించినట్లయితే 1908 హెల్ప్ లైన్ కు సమాచారం అందిస్తే ఈగల్టీం వెంటనే స్పందిస్తుందని తెలిపారు. మిడ్జిల్ మండలంలో డ్రగ్స్ వినియోగంపై కొన్ని అనుమానాలు ఉన్న నేపథ్యంలో పోలీసులు నిగా పెట్టినట్లు చెప్పారు.డ్రగ్స్ నిర్మూలల్లో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమాజం కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. విద్యార్థులు మంచి చదువులతో ఉన్నత స్థాయికి చేరుకొని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని డి.ఎస్.పి శంకర్ యాదవ్ ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లను అందజే శారు. ఏఎంసీ చైర్మన్ జ్యోతి,గ్రామ సర్పంచ్ శంకర్,ఉప సర్పంచ్ మమత, తహసిల్దార్ స్వప్న, ఎంపీడీవో గీతాంజలి, ఎంఈఓ సరస్వతి, వైద్య సిబ్బంది సంపత్ కుమార్, వెంకటేశ్,తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక సదుపాయాలతో పోలీస్ నూతన భవనం

– జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి మార్చి–30 ( జనం సాక్షి)
ప్రజలకు మరింత సమర్థవంతమైన పోలీసు సేవలు అందించడమే లక్ష్యంగా సంగారెడ్డి ఉపవిభాగ పోలీసు నూతన కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగిందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ పక్కన నూతన సంగారెడ్డి ఉపవిభాగ పోలీసు కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... ప్రజలకు మరింత సమర్థవంతమైన పోలీసు సేవలు అందించడమే లక్ష్యంగా సంగారెడ్డి ఉపవిభాగ పోలీసు నూతన కార్యాలయాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఆధునిక సదుపాయాలతో ఏర్పాటు చేసిన ఈ కార్యాలయం సిబ్బంది కార్యకలాపాలు నిర్వహించేందుకు అనుకూలంగా ఉండటంతో పాటు ప్రజల సమస్యలకు వేగంగా పరిష్కారం లభిస్తుందని, ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువ అవుతాయని అన్నారు. పోలీసు శాఖలో సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తూ, ప్రజల భద్రతకు ప్రాధాన్యత



ఇస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డిఎస్పీ సత్యయ్య గౌడ్, డీసీఆర్బీ డిఎస్పీ సురేందర్ రెడ్డి, ఎఆర్ డిఎస్పీ నరేందర్, ఇన్స్పెక్టర్స్ రమేష్, రాము నాయుడు, రామకృష్ణ రెడ్డి, కిరణ్ కుమార్, సదా నాగరాజు, ప్రవీణ్ రెడ్డి, నాగేశ్వర్ రావ్, అనిల్, సబ్– డివిజినల్ పోలీసు అధికారులు, డిఎస్పీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




# 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ చేసిన మేనేజర్

చేర్యాల మార్చి 30,(జనంసాక్షి): చేర్యాల మండల కేంద్రంలో ఉన్న 108 అందులెన్స్ ను సిద్ధిపేట జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ సంపత్ ఆకస్మిక తనికి చేసి వాహనంలో ఉన్న అన్ని పరికరాల పనితిరును చూసి అంబులెన్స్ విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది ఈయంటి శ్రీకాంత్, శిరీష , పైలెట్ అర్జున్,రమేష్ ల పనితిరును మెచ్చుకున్నారు. ఈ సందర్బంగా ఏమార్జెన్సీ సర్వీస్ కోసం చేర్యాల మండల ప్రజలకి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సిద్ధిపేట జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ సంపత్ అంబులెన్స్ సిబ్బందికి సూచించారు.




# రంగంపేట రైతు వేదికలో పంట మార్పిడిపై అవగాహన సదస్సు

- శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ

కొల్చారం, మార్చి 30, (జనం సాక్షి): కొల్చారం మండలంలోని రంగంపేట్ రైతువేదికలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం జిల్లా నోడల్ అధికారి శాస్త్రవేత్త, కే.రాహుల్ విశ్వకర్మ ఆధ్వర్యంలో పంట మార్పిడిపై అవగాహన సదస్సు నిర్వహించారు. శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ మాట్లాడుతూ పంట మార్పిడి ఒకే పొలంలో ప్రతి ఏటా లేదా ప్రతి సీజన్‌లో ఒకే పంటను కాకుండా, వేర్వేరు రకాల పంటలను వరుస క్రమంలో పండించే విధానం వ్యవసాయంలో నేల సారాన్ని పెంచడానికి, తెగుళ్లను తగ్గించడానికి ఉపయోగించే సాంప్రదాయ పద్ధతి పంట మార్పిడి యొక్క ముఖ్య ఉద్దేశాలు మరియు ప్రయోజనాలు ఏమనగా నేల సారాన్ని పెంచడం, ఒకే రకమైన పంటను మళ్లీ మళ్లీ వేస్తే నేలలోని పోషకాలు తగ్గిపోతాయి తెలిపారు. పంట మార్పిడి వల్ల నేల సారవంతమవుతుంది, దిగుబడి పెరుగుతుంది, నత్రజని స్థిరీకరణ అనగా మొక్కజొన్న వంటి పంటలు వేసిన తర్వాత, పప్పుధాన్యాల (పెసర, మినుము, వేరుశనగ) పంటలను వేయడం ద్వారా నేలలోని నత్రజని తిరిగి సమకూరుతుంది.తెగుళ్ళ, కీటకాల నియంత్రణ జరుగుతుందని విశ్వకర్మ తెలిపారు.

# సిఎస్ఆర్ నిధులకొరకు కలెక్టర్‌కు వినతి



చౌటకూర్, మార్చి 30 (జనం సాక్షి) : చౌట్కూర్ మండల కేంద్రంలోని ఎంపీడిస్లారి కంపెనీ సి ఎస్ ఆర్ ఫౌండేషన్ నిధులు గ్రామ అభివృద్ధి గురించి గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీటి సదుపాయాలు, రోడ్ల మరమ్మతులు, పాఠశాలల అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులు పరిశ్రమల నిధులను గ్రామీణాభివృద్ధికి మళ్లించాలని అండర్ గ్రౌండ్ నాల మరియు సిసి రోడ్లు నిర్మాణం మరియ నిధులు రావాలని గ్రామ సర్పంచ్ పర్కలా రామ్ రెడ్డి ఈరోజు ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కంపెనీ యాజమాన్యం నుంచి వినతి పత్రం తీసుకొని వస్తే నిధులు మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా సర్పంచ్ కి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పార్కాల రాంరెడ్డి, రామా గౌడ్, జైపాల్ రెడ్డి, వార్డ్ సభ్యులు, అశోక్, లక్ష్మయ్య, తదితరులు ఉన్నారు.

# బొమ్మరెడ్డి గూడెంలో చలి వేంద్రం ప్రారంభం

చౌటకూర్ మార్చి 30 ( జనం సాక్షి)
మండల పరిధిలోని బొమ్మరెడ్డి గూడెం గ్రామంలో సోమవారం నాడు గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర చలివేంద్రం ను ఏర్పాటు చేశారు, ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్,ఉపసర్పంచ్ రజిని గోపాల్,కార్యదర్శి నరేష్, అంగన్వాడీ టీచర్ గీత, ప్రైమరీ స్కూల్ టీచర్ నాగరాజు, మాజీ ఎంపీటీసీ సుదర్శన్, రఘునాయక్,పోసాని పేట ఉపసర్పంచ్ రమేష్, రాజు కుమార్ అరుణ్ నాయక్,సర్వన్ నాయక్, రాజు, వసంత్,సురేష్, సంగ్య లు పాల్గొన్నారు.



## పాముకాటుతో గేదె మృత్యువాత

కోహెడ మార్చి 30:( జనంసాక్షి): మండలంలోని బస్వాపూర్ గ్రామంలో పాముకాటుతో గేదె మృత్యువాత పడింది. బాధిత పాడి రైతు కోల రాజు తండ్రి మల్లయ్య తన వ్యవసాయ క్షేత్రంలో కట్టివేసిన గేదెలను ఉదయం వెళ్లి చూసేసరికి గేదె నురగలు కక్కుతూ కన్పించింది. వెటర్నరీ డాక్టర్ వచ్చి ఇంజక్షన్ ఇచ్చినా ఫలితం లేకపోయిందని రైతు ఆవేదన వ్యక్తం చేసాడు. అధికారులు వచ్చి పంచనామా నిర్వహించారు.



సుమారు 80 వేల రూపాయల విలువ చేసే గేదె మృతి చెందడం వల్ల తనకు నష్టం జరిగిందని, ప్రభుత్వం తరుపున సాయం చేయాలని బాధిత రైతు, గ్రామస్తులు కోరారు.

## 1న అయ్యప్ప స్వామి మహాపడిపూజ

– ఆలయ కమిటీ అధ్యక్షులు తాటిపెల్లి ఆంజనేయులు గుప్త

చేర్యాల (జనంసాక్షి) మార్చి 30 : అయ్యప్ప స్వామి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఏప్రిల్ 1న చేర్యాల అయ్యప్ప స్వామి ఆలయంలో మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించనున్నట్లు అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు తాటిపెల్లి ఆంజనేయులు గుప్త తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవ కార్యక్రమానికి భక్తమహాశయులు సతీ సమేతముగా పెద్ద ఎత్తున రావాలని పేర్కొన్నారు. ఉదయం స్వామివారికి పంచామృత అభిషేకలతో ప్రత్యేక పూజలు నిర్వహించబడతాయని అన్నారు. అనంతరం మహా పడిపూజ కార్యక్రమం ఉంటుందని అన్నారు. పడిపూజ అనంతరం తీర్థ ప్రసాదలతో పాటు మహా అన్నప్రసాద కార్యక్రమం ఉంటుందని తెలిపారు.



## ప్రజలు ఆరోగ్యం పై శ్రద్ద వహించాలి

**- టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**

**- సంగారెడ్డి పట్టణంలోని 15 వ వార్డులో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారబించిన నిర్మలా జగ్గారెడ్డి**

సంగారెడ్డి టౌన్ మార్చి 30 జనం సాక్షి : సంగారెడ్డి పట్టణంలోని 15వ వార్డు రాజంపేట్ భవాని మందిర్ వద్ద కౌన్సిలర్ సుష్మిత ప్రశాంత్ ఆధ్వర్యంలో సోమవారం మహేశ్వర మెడికల్ కాలేజీ సహకారంతో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ హెల్త్ క్యాంప్‌లో వైద్యులు రోగులకు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవలను వినియోగించుకున్నారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్ ,కౌన్సిలర్ లు సంగీత మహేష్, వీణా కిరణ్, వంశీ, శ్రీకాంత్ గౌడ్, సతీష్ రెడ్డి నాయకులు కూన సంతోష్ , మహేష్. ముదిరాజ్ , కసిని రాజు, రాజంపేట శ్రీను, ఆరిఫ్, శాంతి కుమార్, చిత్తరీ యాదగిరి వైద్య సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

**జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య**



సంగారెడ్డి, టౌన్ మార్చి 30 (జనం సాక్షి) ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని,ప్రజావాణి దరఖాస్తలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులకు ఆదేశించారు.
సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మాధురి,పాండు, సబ్ కలెక్టర్ ఉమా హారతితో కలిసి కలెక్టర్ జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతి ఆర్జికి ప్రాధాన్యత నిచ్చి సంబంధిత శాఖల అధికారులు నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కారం చూపాలన్నారు. ప్రజలకు పారదర్శకంగా, జవాబుదారీతనంతో సేవలు అందించాలన్నారు. ప్రజావాణిలో రెవెన్యూ, వైద్య ఆరోగ్యం, విద్య, గ్రామీణాభివృద్ధి, పంచాయతి, వ్యవసాయ, మహిళా శిశు సంక్షేమం, బీసీ అభివృద్ధి శాఖలు, నీటి పారుదల, ట్రాన్స్పోర్ట్, అనిమల్ హస్పెంద్రి, మున్సిపాలిటీలు, ఉపాధి తదితర శాఖలకు సంబంధించి 50 ఆర్జీలు అందాయి.
ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సోదరభావంతో మెలగాలి : ఎస్ఐ శ్రీనివాస్

పాపన్నపేట, మార్చి 30 (జనంసాక్షి) : కుల వివక్ష లేని సమాజ నిర్మాణమే ధ్యేయమని పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం నామాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగం కల్పించిన సమాన హక్కులను గౌరవిస్తూ,గ్రామాల్లో అందరూ సోదరభావంతో మెలగాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ గానజిగారి బేతమ్మ దశరథ్,ఉప సర్పంచ్ బాలరాజు,ఆర్ఐ



సత్తు స్వామి,పంచాయతీ కార్యదర్శి స్నేహ పాల్గొన్నారు.

## సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ ద్వారా 219 మొబైల్స్ రికవరీ

ప్రాంతాల నుంచి మొత్తం 219 సెల్ ఫోన్లను రికవరీ చేసినట్లు తెలిపారు. వాటిని సోమవారం "మొబైల్ రికవరీ మేళా" ద్వారా



బాధితులకు అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో మొబైల్ ఫోన్ లేకుండా చిన్న లావాదేవీ కూడా జరగడం లేదన్నారు. బ్యాంక్ ఖాతాలు, పాస్‌వర్డ్ ల వంటి రహస్య సమాచారాన్ని మొబైల్‌లో భద్రపరుస్తున్నారని, ఈ నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు మొబైల్ ఫోన్లను దొంగిలించి, వీక్ పాస్‌వర్డ్స్‌ను బ్రేక్ చేసి ఫోన్ పే, గూగుల్ పే ద్వారా డబ్బులు దోచుకుంటున్నారని అన్నారు. మొబైల్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం ఫోన్ మాత్రమే కాకుండా వ్యక్తిగత సమాచారంతో పాటు, డబ్బులు కూడా కోల్పోతున్నారని తెలిపారు. ఎవరైనా సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ లను కొనుగోలు చేసినట్లైతే అట్టి షాప్ యజమాని నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ దొంగలు, దొంగిలించిన ఫోన్లను, మొబైల్ షాప్ లలో అమ్ముతున్నారని, తక్కువ ధరకు వస్తుందని, దొంగిలించబడిన ఫోన్ అని తెలియక, కొనుగోలు చేసిన అమాయక ప్రజలు మోసాలకు గురి అవుతున్నారన్నారు. ఏ షాప్ యజమానులైన దొంగిలించబడిన ఫోన్ అని తెలిసి కూడా కొనుగోలు చేసినట్లైతే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ టీమ్స్ ఇంచార్జ్ సదా నాగారాజు ఇన్స్పెక్టర్ ఐటి సెల్, సైబర్ సెల్ సిబ్బంది భవానీ, ఇర్ఫాన్ అలీ, హరి కృష్ణ, స్నేహిత, రాజలింగం, సంతోష్, మమత, రవి, సంజీవ్, ఉదయ్, అన్నపూర్ణ, భారతి, విజయ్ తదితర ఐటి సెల్ సిబ్బంది కీలకంగా వ్యవహరించారని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## ఘనంగా కౌన్సిలర్ పొన్న రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



సంగారెడ్డి టౌన్ మార్చి 30 (జనం సాక్షి) సంగారెడ్డి పట్టణం 12వ వార్డు కౌన్సిలర్ పొన్న రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పోతిరెడ్డిపల్లి ప్రాంతంలో ఆయన జన్మదినం సందర్భంగా పి ఆర్ ఆర్ యువ సేన ఆధ్వర్యంలో సోమవారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం బృందావనం కాలనీలోని దువ హాస్పిటల్ వద్ద కేక్ కట్ చేసి ప్రజలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. గత ఐదు సంవత్సరాలుగా నిరంతరం రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నామని పి ఆర్ ఆర్ యువ సేన సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ దశరాథ్ రెడ్డి పాల్గొని పొన్న రాజేందర్ రెడ్డిని శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా పొన్న రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, అభిమానుల ప్రేమకు కృతజ్ఞతలు తెలిపారు. గత 15 సంవత్సరాలుగా యువకులు తనకు అండగా నిలిచి ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేశారని పేర్కొన్నారు. యువత సహకారం లేకపోతే ఈ స్థాయికి చేరుకునే అవకాశం ఉండేది కాదని అన్నారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.
కార్యక్రమం లో మల్లేశం ,కిష్టారెడ్డి ,రాజమలరెడ్డి, మోహన్, అశోక్ ,దామోదర్ , అజ్గర్, గిరి, ఇంతియాజ్, దేవేందర్ ,మహేష్, సందీప్ ,శ్రీనివాస్ ,సతీష్, ప్రకాష్ ,సంతోష్ రెడ్డి ,అశోక్ ,మధు , నరేష్ ,దస్తగిరి , నిఖిల్ ,వరుణ్ , శేఖర్ ,కిరణ్ ,నరసింహారెడ్డి , కొమురయ్య ,పెద్ద ఎత్తున యువకులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

కొల్చారం, మార్చి 30, (జనం సాక్షి):
అపోలో ఫార్మసీ సంస్థలో హైదరాబాద్ నందు లిలి పనిచేయుటకు అర్హతలు ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలను కల్పించుటకు 2-4-2026 ,గురువారం రోజున మెదక్ ప్రైవేట్ ఐటిఐ (విద్యుత్ సబ్ష్టేషన్ ఎదురుగా) లో. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట 30 నిమిషాల వరకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు అపోలో ఫార్మసీ సంస్థవారు తెలిపారు. అర్హత ,ఆసక్తిగల నిరుద్యోగ అభ్యర్థులు జాబ్ మేళాకు పూర్తి సమాచారంతో , అనుభవం ఉన్నవారు, ఫ్రెషర్స్ పాల్గొనవచ్చని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.
వివరాల కోసం 8247656356 నంబర్ ను సంప్రదించాలన్నారు.

## ప్రాథమికోన్నత పాఠశాలలో సందర్శించిన మెదక్ డైట్ ప్రిన్సిపాల్ డి. రాధా కిషన్



పెద్ద శంకరంపేట మార్చి 30 ( జనం సాక్షి) పెద్ద శంకరంపేట మండలంలో కమలాపూర్ ప్రాథమికొన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎస్ సర్వే--2026ను డైట్ ప్రిన్సిపాల్ డి. రాధాకిషన్ పరిశీలకులుగా సందర్శించారు.
ఈ సందర్భంగా చీజజు=ు ఆధ్వర్యంలో ్రాూ=ాఖఎ సంస్థ దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన పాఠశాలలలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను అంచనా వేయడానికి నిర్వహిస్తున్నారని తెలియజేశారు. మన మెదక్ జిల్లా వ్యాప్తంగా 10 ఎంపిక చేయబడిన పాఠశాలలలో ఈ సర్వే నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ FLS సర్వే విద్యార్థుల సామర్థ్యాన్ని అంచనా వేయడంలో సహాయపడుతుందని, తద్వారా విద్యా బోధనలో రావాల్సిన మార్పులను విశ్లేషించవచ్చని తెలియచేసారు. ఈ సర్వే ని డైట్ విద్యార్థుల ద్వార్ఖఎ సహాయంతో FLS APP ద్వారా నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్ పరీక్షిస్తున్న తీరు గమనించారు. సర్వేను క్రమబద్ధంగా నిర్వహిస్తున్న తీరును అభినందించారు.

## ప్రభుత్వం స్పందించి నీటిని వెంటనే విడుదల చేయాలి


– తుక్కపూర్ గ్రామ సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు



కొల్చారం, మార్చి 30, (జనం సాక్షి):
రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సింగూర్ నుండి ఘనపూర్ ప్రాజెక్టుకు 0.35 టీఎంసీ నీటిని విడుదల చేయాలని అసెంబ్లీలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రస్తావించడంతో సంబంధిత సింగూర్ ప్రాజెక్ట్ అధికారులకు స్పష్టమైన జీవో నీటి విడుదల కోసం వచ్చినప్పటికీ, కావాలనే కాంగ్రెస్ ప్రభుత్వం నీటి విడుదలను నిలిపివేయడం సమంజసం కాదని తుక్కాపూర్ గ్రామ సర్పంచ్ ఆంజనేయులు అన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ యాసంగి పంటలు కోతకొచ్చే సమయంలో పంట పొలాలు ఎండిపోయే దశలో ఉన్నాయని,ప్రభుత్వం స్పందించి నీటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవం

చేర్యాల (జనంసాక్షి) మార్చి 30: తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని చేర్యాల పట్టణంలో టీడీపీ నాయకులు ఒగ్గు రాజు తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం వారు కార్యకర్తలతో నాయకులతో సమావేశం ఏర్పరచుకొని మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గతంలో తెలంగాణలో చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు, పలు సంక్షేమ కార్యక్రమాలు గుర్తు చేస్తూ రానున్న రోజుల్లో తెలంగాణ లో తెలుగుదేశం పార్టీ పసుపు జెండా రెపరెపలాడడం కోసం కార్యకర్తలు నాయకులు అహర్నిశలు ప్రజల కోసం ప్రజల ఆశయం కోసం ఈ ప్రాంత మనుగడ కోసం తెలుగుదేశం పార్టీగా ముందు ఉంటామని తెలిపారు. ఎండి హిగ్ బాల్, పాము శివలింగం, వాసం బిక్షపతి, కరక చంద్రారెడ్డి,స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## విజయవంతమైన ఉచిత కంటి శిబిరం

పెద్ద శంకరంపేట మార్చి 30 (జనం సాక్షి)
మండల కేంద్రమైన పెద్ద శంకరంపేటలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం అయింది. మండల పరిధిలోని ప్రభుత్వ ఉద్యోగులు విశ్రాంత ఉద్యోగులుతో పాటు గ్రామ ప్రజలు కొందరు కూడా ఈ ఉచిత శిబిరానికి హాజరై తమ కంటి పరీక్షలు నిర్ణయించుకున్నారు. ఈ శిబిరంలో కంటి చూపు పరీక్షలు కంటి నరముల పరీక్ష లోహిత పరీక్షలు కళ్ళజోడు పరీక్ష పిల్లలకు ప్రత్యేక కంటి పరీక్షలు గ్లకోమా రెడ్డిన పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల అనంతరం శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి హెల్త్ హెల్త్ కార్డు ద్వారా మెడివిజన్ కంటి ఆసుపత్రి హైదరాబాదులో చికిత్సలు నిర్వహించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. డాక్టర్లచే సమగ్ర పరీక్ష కంటి సమరము కుల పరీక్ష నిర్వహించిన అనంతరం గ్లోకోమా దయాబెటిక్ రేటు



ఓవతి కార్నియా లోపాల నిర్ధారణకు అవసరమైన పరీక్షలు నిర్వహించి ఉద్యోగ ఆరోగ్య పరిరక్షణ పథకం ద్వారా ఎలాంటి రుసుము లేకుండా శస్త్ర చికిత్సలు చేయబడుతాయని ఉద్యోగుల సంఘం నాయకులు పేర్కొన్నారు. కంటి డాక్టర్లు దీప్తిసింగ్ రమణ, నవీన్ కుమార్ వేణుగోపాల్ తో పాటు మండల ఉద్యోగ ఉపాధ్యాయ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నర్సింలు అధ్యక్షులు రామచంద్ర చారి, ఆదరణ కార్యదర్శి మోహన్ కోశాధికారి దశరథ్ ఎస్ నారాయణ,విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలు విధి కాదు : మెదక్ డీఎస్పీ

పాపన్నపేట, మార్చి 30 (జనంసాక్షి) : ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా మాత్రమే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్ వ్యాఖ్యానించారు.
సోమవారం అబ్లాపూర్ గ్రామంలో అరైవ్ – అలైవ్ అవగాహన కార్యక్రమం పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరై డీఎస్పీ మాట్లాడారు. ప్రమాదాలు నిర్లక్ష్యపు డ్రైవింగ్,అతివేగం,ఆపసవ్య దిశలో,మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి కారణాల వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.శిరస్త్రాణం ధరించకపోవడం వలన అధిక మరణాలు నమోదవుతున్నాయన్నారు. ఇంటి పెద్ద రోడ్డు ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని,ఒక్కరి నిర్లక్ష్యం వల్ల కుటుంబం ఆర్థికంగా,మానసికంగా తీవ్రంగా నష్టపోతుందని అన్నారు. జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో దాదాపు 60 శాతం ద్విచక్ర వాహనాలకు సంబంధించినవేనని వెల్లడించారు.మైనర్లు వాహనాలు నడపకూడదని,డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. కార్యక్రమంలో మెదక్ గ్రామీణ సీఐ జార్జ్,స్థానిక సర్పంచ్,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నీరుడి వెంకటేశం తదితరులు ఉన్నారు.




## ఏకగ్రీవంగా టీఎన్జీవో తాలూకా అధ్యక్షునిగా ఎన్నికైన కావలి తిరుపతయ్య



మిడ్జిల్ మార్చి 30 (జనం సాక్షి) తెలంగాణ నాన్ గెజిటెడ్ తాలూకా అధ్యక్షునిగా మిడ్జిల్ మండలం వాడ్యాల గ్రామానికి చెందిన కావలి తిరుపతి ఏకగ్రీవంగా ఎన్నిక అవడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.
సోమవారం జరిగిన టీఎన్జీవో మాయా ఎన్నికలలో భాగంగా మిడ్జిల్ మండలం వాడ్యాల గ్రామానికి చెందిన కావలి తిరుపతయ్య ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం పట్ల ఉద్యోగస్తులు తాలూకా నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా తిరుపతయ్య ఉద్యోగ పట్ల నీతి నిజాయితీతో పని చేయడం జరుగుతుందని ఇలాంటి వ్యక్తి అధ్యక్షుడిగా వాడడం సమంజసం అని వివిధ శాఖల. ఉద్యోగస్తులు తిరుపతియ్యకు సన్మానం చేశారు.

## పట్టాలు ఉండి కబ్జాలో ఉన్న వారికి నిర్మాణ అనుమతి ఇవ్వాలి

అమీన్పూర్, మార్చి 30(జనం సాక్షి)
అమీన్పూర్ డివిజన్ పరిధిలోని సుల్తాన్పూర్ లో ఇంటి జాగల పట్టాలు ఉండి ,కబ్జాలో ఉన్నవారికి ఇండ్లు నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని సిపిఎం నాయకులు నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. సర్వే నెంబర్ 381 ప్రభుత్వ భూమి లో పట్టాలు పొంది ఆరు సంవత్సరాలుగా కబ్జాలో ఉన్న పేదలతో కలిసి సోమవారం అమీన్పూర్ తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సుల్తాపూర్ గ్రామంలో కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమి రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్లు చేసి అమ్ముకుంటున్నా పట్టించుకోని అధికారులు పట్టాలు ఉండి కబ్జాలో ఉన్న పేదలకు ఇల్లు కట్టుకోవడానికి అనుమతి ఇవ్వడం లేదని విమర్శించారు.



గతంలో ఇల్లు లేని పేదలకు ప్రభుత్వం100 గజాల చొప్పున సర్వే నెంబర్ 381లో ఇంటి జాగల కోసం పట్టాలు ఇచ్చారని తెలిపారు. గత ఆరు సంవత్సరాలుగా తమకు స్థలాలు చూపించి ఇల్లు కట్టుకోవడానికి అనుమతించాలని కలెక్టర్ కి స్థానిక తహసిల్దార్ కు అనేకమార్లు విన్నవించామన్నారు. అధికారులు కేసులు కూడా పెట్టడం జరిగిందని గుర్తు చేశారు. చిన్న రేకుల షెడ్లు వేసుకొని నివాసం ఉంటున్నారని, కాబట్టి వారికి పూర్తిస్థాయిలో ఇండ్లు నిర్మించుకోవడానికి అనుమతులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పేదలు మంగలి యాదయ్య,ఆంజనేయులు, కిష్టయ్య, సంపూర్ణ, సుజాత, నిర్మల లక్ష్మి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ వాడితే జీవితం అంధకారం

- మక్తల్ సీఐ రామ్ లాల్

మక్తల్, మార్చి 30 (జనంసాక్షి)
99 రోజుల ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మక్తల్ పట్టణంలోని ఏఆర్ఐ ఎం పంక్షన్ హాల్‌లో, నేరెడ్గం గ్రామంలో విద్యార్థులు, యువతకు డ్రగ్స్ వ్యతిరేకంగా విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మక్తల్ సీఐ రామ్ లాల్ మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై వివరిస్తూ, యువత తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ వాడితే జీవితం అంధకారం అవుతుందని తెలిపారు.డ్రగ్స్ వినియోగం వ్యక్తిగత జీవితానికే కాకుండా కుటుంబం మరియు సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. ఎవరైనా డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1908 లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని కోరారు.ఈ సందర్భంగా విద్యార్థులు, యువతతో కలిసి డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించడంతో పాటు అవగాహన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు క్రీడా సామాగ్రి



అందించారు. ఈ కార్యక్రమంలో ఈగల్ ఫోర్స్ ఎస్సై జీవన్ రెడ్డి, మండల విద్యాధికారి, రిటైర్డ్ సీఐ రాములు, ఎస్సై రేవతి, మెడికల్ ఆఫీసర్ వినుత, ఉపాధ్యాయులు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.